# ఈ కార్యదర్శి మాకొద్దు సార్...

4 లో



కెరటం
( సామాన్యుడి ఆయుధం ) న్యూస్
ఆదివారం 16, జూన్ 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# ఘనంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పుట్టిన రోజు వేడుకలు

- రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన పువ్వాళ్ళ, రాయల

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క పుట్టిన రోజు సందర్భంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ మిగతా 2లో..



## ఖమ్మం, భద్రాద్రి జిల్లా కలెక్టర్లు బదిలీ..

- ఖమ్మం కలెక్టర్‌గా ముజామిల్ ఖాన్
- భద్రాద్రి జిల్లాకు జితేష్ వి.పాటిల్
- ఖమ్మం జిల్లాలో మరో ఇద్దరు ఐపిఎస్‌లు బదిలీ





వనం నాగయ్య, కెరటం న్యూస్

తెలంగాణ రాష్ట్రంలో భారీగా ఐఏఎస్‌లను బదిలీ చేశారు. ఈ బదిలీల్లో పలువురు కలెక్టర్లను కూడా ట్రాన్స్‌ఫర్ చేశారు. కొత్త ప్రభుత్వం వచ్చిన ఆరు నెలలకే తెలంగామలో జిల్లా కలెక్టర్లను మారుస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. సుమారుగా 20 జిల్లాలకు కలెక్టర్లను బదిలీ చేశారు. బదిలీ అయిన కలెక్టర్ల వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దపల్లి మిగతా 2లో..

## మార్క్సిజంతోనే పురోగమనం

- సంస్థాగత నిర్మాణమే లక్ష్యంగా కార్యాచరణ
- శిక్షణా తరగతుల్లో కూనంనేని
- ప్రజా సంఘాల బలోపేతంపై ప్రత్యేక దృష్టి బాగం




ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

మార్క్సిజంతోనే దేశం పురోగమిస్తుంది తప్ప మరో ప్రత్యామ్నాయ మార్గం లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు –తెలిపారు. కమ్యూనిజం అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతుందన్నారు. శిక్షణా తరగతుల్లో భాగంగా రెండవ రోజున ప్రస్తుత మిగతా 2లో..

## సంపూర్ణ ఆరోగ్యానికి చిరునామా యోగ

- డాక్టర్ సామినేని సీతయ్య

3



## జూలై 6న మెగా ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం

- ప్రకాష్ ప్రాజెక్ట్స్-బీవీకే ఆధ్వర్యంలో... గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ హైదరాబాద్ వారిచే...
- విలేకరుల సమావేశంలో బత్తినేని స్వాతి, వై.శ్రీనివాసరావు

2






సైబర్ నేరగాళ్లు పంపిస్తున్న లింకులు, మెసేజ్‌లకు

## స్పందించవద్దు

- పోలీస్ కమిషనర్

3

# ఘనంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పుట్టిన రోజు వేడుకలు





(మొదటిపేజీ తరువాయి..)

అధ్వర్యంలో తలసేమియా వ్యాధి గ్రస్తులకు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, పులిపాటి వెంకయ్య, ఖమ్మం జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొక్క శేఖర్ గౌడ్, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు పుచ్చకాయల వీరభద్రం, ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా యస్.సి.సెల్ అధ్యక్షులు బోడ్డు బోందయ్య, ఖమ్మం జిల్లా ఐన్ టియుసి అధ్యక్షులు నాగ సీతారాములు గారు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె హుస్సేన్, ఖమ్మం జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గౌస్, పాలకుర్తి నాగేశ్వరరావు ముదుముంతల గంగరాజు, బచ్చలకూరి నాగరాజు, మల్లెల అజయ్, బయినాల నర్సింహరావు, మట్టా రవీందర్ రెడ్డి, మద్ది వీరారెడ్డి, అబ్దుల్ అహాద్, అనిల్, రవి, పుష్ప, రాజశేఖర్ గౌడ్ యడవెల్లి నాగరాజు, సోమనబోయిన సాయి నవీన్, యశ్వంత్, లంజంపల్లి వీరబాబు, రూరల్ మండల ఓబిసి సెల్ అధ్యక్షులు అంజయ్య, యాసీన్, ఇబ్రహీం, గుడిబోయిన వెంకటేశ్వర్లు, పొట్టపింజర రవి, తదితరులు పాల్గొన్నారు.

## జూలై 6న మెగా ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపులో భాగంగా జూన్ 6న ఖమ్మం మంచికంటి హాల్ లో మెగా ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం నిర్వహిస్తున్నట్లు,ఈ అవకాశాన్ని ప్రజలు ఉపయోగించుకోవాలని ప్రకాష్ ప్రాజెక్ట్ డైరెక్టర్ అధినేత బత్తినేని స్వాతి, బీవీకే చైర్మన్ వై శ్రీనివాసరావు కోరారు. శనివారం మంచికంటి హాల్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆధునిక ఆహార ప్రపంచంలో క్యాన్సర్ వ్యాధి విస్తృతంగా వ్యాప్తి చెందుతుంది అని, ముఖ్యంగా మహిళల్లో క్యాన్సర్ వచ్చే సంఖ్య గణనీయంగా పెరిగింది అని ఈ నేపథ్యంలో గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ హైదరాబాద్ వారిచే ప్రకాష్ ప్రాజెక్ట్స్ వారి సౌజన్యంతో ఉచితంగా క్యాన్సర్ నిర్ధారణ శిబిరం నిర్వహణకు పూనుకున్నామని తెలిపారు. అత్యాధునిక టెక్నాలజీ వైద్య పరికరాలతో హైదరాబాద్ నుంచి భారీ వాహనం (బస్సు) వస్తుంది అని, ఆధునిక ల్యాబ్ మిషన్ టెస్ట్ లు ద్వారా శరీరంలో దాక్కుని వున్న కేన్సర్ యొక్క పరిస్థితిని గుర్తిస్తారు అని తెలిపారు. 40 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళ ఈ శిబిరంలో పాల్గొని బ్రెస్ట్ క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ టెస్ట్ లు చేయించుకోవాలి అని కోరారు. ముఖ్యంగా ఆర్థికంగా ఇబ్బందులు వుండి హైదరాబాద్ వెళ్ళలేని మహిళలు ఈ శిబిరంలో పాల్గొని టెస్ట్ లు చేయించుకోవాలి అని కోరారు. జూలై 6 శనివారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటలు వరకు ఈ ఉచిత వైద్య శిబిరం అందుబాటులో వుంటుంది అని తెలిపారు. 6న జరిగే మెగా మెడికల్ క్యాంపులో ప్రకాష్ ప్రాజెక్ట్ అధినేత బత్తినేని ప్రకాష్, సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ప్రముఖ డాక్టర్లు యలమంచిలి రవీంద్రనాథ్, సి భారవి, కొల్లి అనుదీప్, షేక్ రెహానా బేగం, యార్లగడ్డ రజిత, రావిళ్ళ రంజిత్, జెట్ల రంగారావు, పిల్లలమర్రి సుబ్బారావు , గుడిపూడి రాజేష్ తదితర ప్రముఖ డాక్టర్లు పాల్గొంటారు అని తెలిపారు.మరింత సమాచారం కోసం 9866232511, 95736 91669, 99089 06720 నెంబర్ లను సంప్రదించాలి అని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, భీమవరపు పుల్లారావు, బోడపట్ల సుదర్శన్, వాసిరెడ్డి వీరభద్రం, నర్రా రమేష్, ఎస్ కె అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు

## సిపిఎం పార్టీ సభ్యుడు గుంటుపల్లి రవికాంత్ మృతి





**ఖమ్మం త్రీ టౌన్, కెరటం న్యూస్:** శనివారం 30వ డివిజన్ సిపిఎం పార్టీ సభ్యుడు గుంటుపల్లి రవికాంత్ ఆరోగ్య కారణాలవల్ల మృతి చెందాడు. అతని మృతి తెలియగానే. సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు. శ్రీకాంత్ జిల్లా కమిటీ సభ్యులు . ఎర్ర శ్రీనివాసరావు. వై విక్రం. కళ్యాణం వెంకటేశ్వర రావు. సిపిఎం సీనియర్ నాయకులు బండారు యాకయ్య. సిపిఎం త్రీ టౌన్ కార్యదర్శి. భూక్య శ్రీనివాస్. 35 డివిజన్ కార్పొరేటర్. ఎల్లంపల్లి వెంకట్రావు. ఎస్కే.ఇమామ్. పెద్ద ఉపేంద్ర చారి. సుగల హనుమంతరావు. తదితరులు భౌతికయని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. ముందుగా . గుంటుపల్లి రవికాంత్ మృతదేహంపై సిపిఎం పార్టీ జెండా కప్పి నివాళు లర్పించారు పూలదండలతో. ఈ సందర్భంగా. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు. ఎర్ర శ్రీకాంత్. మాట్లాడుతూ. త్రీ టౌన్ లో ని 30 డివిజన్ శాఖ సభ్యుడిగా. అలాగే అతని భార్య గుంటుపల్లి శైలజ పార్టీ సభ్యురాలుగా కొనసాగుతున్నారు. పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేసేవాడని. పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవాడని కొనియాడారు. వారి కుటుంబానికి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు.

## మార్క్సిజంతోనే పురోగమనం

(మొదటిపేజీ తరువాయి..)



రాజకీయ పరిస్థితులు సిపిఐ అనే అంశాన్ని కూనంనేని బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో పలు అంశాలు రాజకీయాలను ప్రభావితం చేస్తున్నాయని ప్రజల నిస్పష్ట అభిప్రాయం ఎన్నికల సందర్భంగా బహిర్గతం కావడం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతి ఎన్నికల సందర్భంలోను ఏదో ఒక అంశం రాజకీయాలను ప్రభావితం చేసి గెలుపోటములను నిర్దేశిస్తుందన్నారు. ఒకసారి సానుభూతి ఓట్లు, మరోసారి మతపరమైన ఓట్లు కొన్ని పార్టీలను అధికారంలోకి – తీసుకువస్తున్నాయన్నారు. సువిశాల భారతదేశంలో కుల, మత, ఆర్థిక పరిస్థితులకు అతీతంగా ప్రజలందరినీ ఏక దృష్టితో చూడగలిగిన సిద్ధాంతం కమ్యూనిజం మాత్రమే అన్నారు. పార్టీ బలానికి అనుగుణంగా పోరాట కార్యక్రమం రూపొందించబడాలని ఆయన సూచించారు.

**ప్రజా సంఘాల బలోపేతంపై ప్రత్యేక దృష్టి : బాగం**

కమ్యూనిస్టు పార్టీ అనుబంధ సంఘాలను బలోపేతం చేయడం ద్వారా మాత్రమే కమ్యూనిస్టు పార్టీ విస్తరణ సాధ్యమవుతుందని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ తరహాలోనే ప్రజా సంఘాలు దైనందిన కార్యాచరణ రూపొందించుకుని అందుకు అనుగుణంగా పని చేయాలన్నారు. పార్టీ నిర్మాణం పై కేంద్రీకరించి కార్యక్రమాల రూపకల్పన జరిపి అమలు చేయాలని అప్పుడే పార్టీ విస్తరణ సాధ్యమవుతుందన్నారు. రెండవ ఆరోజు సిపిఐ శిక్షణా తరగతుల్లో భాగంగా శనివారం పార్టీ నిర్మాణం నూతన సవాళ్లు అనే అంశాన్ని ఆయన బోధించారు. ఈ శిక్షణా తరగతుల్లో పార్టీ కార్యక్రమాలపై సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ప్రసంగించగా శిక్షణా తరగతులకు జమ్ముల జితేందర్రెడ్డి ప్రిన్సిపాల్గా, శింగు నర్సింహారావు వైస్ ప్రిన్సిపాల్గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం, భద్రాద్రి జిల్లా కలెక్టర్లు బదిలీ..

(మొదటిపేజీ తరువాయి..)

జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ను ఖమ్మం జిల్లా కలెక్టర్గా, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఆదర్శ సురభిని వనపర్తి జిల్లా కలెక్టర్గా ఉద్యోగోన్నతి లభించింది. సత్యప్రసాద్ను ఖమ్మం అదనపు కలెక్టర్ నుంచి జగిత్యాల కలెక్టర్గా బదిలీ చేశారు. జితేష్ వి పాటిల్ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్గా, మంచిర్యాల జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ను నాగర్కర్నూల్ జిల్లా కలెక్టర్గా, ట్రాన్స్కో జేఎండీ సందీప్ కుమార్ ఠ%ఱ%ను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్గా, అనురాగ్ జయంతిని కరీంనగర్ జిల్లా కలెక్టర్గా, నిర్మల్ కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ను కామారెడ్డిజిల్లా కలెక్టర్గా, రాహుల్ శర్మను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్గా, హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ను నారాయణపేట జిల్లా కలెక్టర్గా, పీ ప్రావీణ్యను వరంగల్ జిల్లా కలెక్టర్ నుంచి హన్మకొండ జిల్లా కలెక్టర్గా, కోయ శ్రీహర్షను పెద్దపల్లి జిల్లా కలెక్టర్గా, విజయేంద్ర బోయిని మహబూబ్నగర్ కలెక్టర్గా, కుమార్ దీపక్ను మంచిర్యాల కలెక్టర్గా, ప్రతీక్ జైన్ను వికారాబాద్ కలెక్టర్గా, నారాయణరెడ్డి వికారాబాద్ కలెక్టర్గా, తేజస్ నందలాల్ను సూర్యాపేట జిల్లా కలెక్టర్గా, సత్య శారదాదేవిని వరంగల్ జిల్లా కలెక్టర్గా, దివాకర్ను ములుగు జిల్లా కలెక్టర్గా, అభిలాష అభినవ్ను నిర్మల్ జిల్లా కలెక్టర్గా నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

# సంపూర్ణ ఆరోగ్యానికి చిరునామా యోగ

- డాక్టర్ సామినేని సీతయ్య



**ఖమ్మం, జూన్ 15, కెరటం న్యూస్ :** సంపూర్ణ ఆరోగ్యానికి చిరునామా యోగా అని ప్రముఖ వైద్యులు డాక్టర్ సామినేని సీతయ్య అన్నారు. ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ లో శనివారం అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని "పెవిలియన్ వాకర్స్ అస్సోసియేషన్", "పాదం యోగ ఆర్గ నైజేషన్" ల ఆధ్వర్యంలో సంయుక్తంగా ఏర్పాటుచేసిన ఉచిత యోగ శిక్షణా తరగతులకు ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ సామినేని సీతయ్య ముఖ్య అతిధిగా హాజరై అభ్యాసకుల నుద్దేశించి ఆరోగ్యం పట్ల సంపూర్ణ అవగాహన కలిపించారు. ఈ సందర్భంగా డాక్టర్ సీతయ్య మాట్లాడుతూ... నేటి ఆధునిక జీవన విధానానికి అలవాటు పడిన ప్రజలు అనేక అనారోగ్యాలకు గురవుతున్నారని వీటన్నిటికీ సంపూర్ణ పరిష్కారమే యోగా అని అన్నారు. పాదం యోగ నిపుణులు శ్రీసంధ్య, మమతా, శోభారాణి లు సుమారు 100 మంది అబ్యాసకులకు వివిధ ఆసనాలు, వాటి వలన కలుగు ఆరోగ్య ప్రయోజనాలపై ఆసనాలతో అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పెవిలియన్ వాకర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొండమీది వెంకట్, కోశాధికారి సుదర్శన్, ఆర్గ నైజింగ్ సెక్రటరీ రాకం శ్యామ్ బాబు, భాస్కర్, దామోదర్ రెడ్డి, కార్మికనేత మంద వెంకటేశ్వర్లు, వెంకట్ బాబు, రామనాదం, విజయ్ కుమార్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్లు పంపిస్తున్న లింకులు, మెసేజ్‌లకు స్పందించవద్దు

- పోలీస్ కమిషనర్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :** ఎస్బీఐ యూనో అప్లికేషన్స్ ఉపయోగిస్తున్న వారిని లక్ష్యంగా చేసుకొని సైబర్ నేరగాళ్లు పంపిస్తున్న లింకులు, మెసేజ్ లను స్పందించి మోస పోవద్దని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏ బ్యాంక్ అయినా అప్ డేట్ కోసం వివరాలు అడగవని, మోసపూరిత మెసేజీలలో వచ్చిన లింకుల పట్ల జాగ్రత్తగా ఉండాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సైబర్ నేరాగాళ్లు డాటాలో ఉన్న ఫోన్ నంబర్ల ఆధారంగా మీ అకౌంట్ లో రివార్డ్ నగదు జామ అవుతుందని, మీ కేవైసీ అప్‌డేట్ కాలేదని.., మీ ఎస్బీఐ యోనో అకౌంట్ బ్లాక్ అయిందని, అన్ బ్లాక్ కోసం పాన్ కార్డ్ నంబర్ లింకులో నమోదు చేస్తే అప్ డేట్ అవుతుందని మెసేజ్ పంపిస్తూ మోసం చేస్తున్నారని తెలిపారు.



మెసేజ్ లకు స్పందించి లింక్ ఓపెన్ చేసిన బాధితుల యూజర్ ఐడీ, పాస్ వర్డ్ ఎంటర్ చేసున అనంతరం వచ్చిన ఓటీపీ ఎంటర్ చేయడంతో 60 శాతం అప్ డేట్ అయిందని తర్వాత పాన్ నంబర్ ఎంటర్ చేయగా 70 శాతం అని చూపిస్తుందని,ఆ తర్వాత మళ్ళీ ఓటిపి రావడంతో ఓటీపీ ఎంటర్ చేయడంతో 90 శాతం చూపించి కొద్దిసేపటి తర్వాత 100 శాతం అప్ డేట్ అయినట్టుగా చూపిస్తుందని తెలిపారు. 100 శాతం అప్ డేట్ చూపగానే విడతల వారీగా బాధితుని అకౌంట్ నుంచి నగదు కట్ అయినట్టుగా మెసేజ్ వస్తుందని తెలిపారు. దింతో డబ్బులు పోయినట్లు తేరుకుంటున్న బాధితులు తాము మోసపోయామని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ను ఆశ్రయిస్తున్నారని తెలిపారు. సైబర్‌నేరగాళ్లు ఎదో ఆశ చూపి వల వేస్తుంటారని, గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా ఫోన్‌లో మాట్లాడి.. ఏదైనా స్కీమ్ గురించి చెబితే అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎవరైనా సైబర్‌నేరగాళ్ల చేతిలో పడి మోసపోతే.. వెంటనే సైబర్‌క్రైమ్ టోల్‌ఫ్రీ నంబర్ 1930 ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే నగదును రికవరీ చేసే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

# కౌలు రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి: మాదినేని

**తల్లాడ, కెరటం న్యూస్ ప్రతినిధి:** తల్లాడ స్థానిక దొడ్డ కృష్ణయ్య భవనంలో నల్లమోతు మోహన్ రావు అధ్యక్షతన రైతు సంఘ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రైతు సంఘ జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్ గారు మాట్లాడుతూ ఈనెల 19వ తేదీన తల్లాడలో జరిగే కౌలు రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఈ సదస్సులో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నాయకులు కౌలు రైతుల సమస్యలను చర్చించి భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తారని ఈ సదస్సులో 2011 కౌలు రైతుల చట్టాన్ని అమలు చేయాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వం కౌలు రైతులు అసలు రైతులే కాదని విస్మరించి ఒదని తెలంగాణ రాష్ట్రంలో 40 శాతానికి పైగా కౌలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని వారి ద్వారా అనేకమంది ఉపాధి



లభిస్తుందని ఆహార ధాన్యాలు ఉత్పత్తి పెరుగుతుందని అన్నారు భూ యజమానికి నష్టం లేకుండా కౌలు రైతులకు రైతు భరోసా కల్పించాలని రైతు బీమా పంటల బీమా కూడా వర్తింపచేయాలని ప్రభుత్వమే స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో నోడల్ అధికారిని నియమించి కౌలు రైతులను గుర్తించి అర్హత పత్రాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బ్యాంకులలో రైతు రుణాన్ని ఎటువంటి షరతులు లేకుండా అందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు శీలం సత్యనారాయణ రెడ్డి శీలం పకీరమ్మ అయినాల రామలింగేశ్వర రావు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన పిల్లల కోసం-నులిపురుగులను నిర్మూలిద్దాం

మధిర కెరటం న్యూస్ ప్రతినిధి: జూన్ 20న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం కార్యక్రమంలో భాగంగా మధిర మండల దెవలప్మెంట్ అభివృద్ధి అధికారి బి వెంకటేశ్వర్లు అధ్యక్షతన మండల టాస్క్ ఫోర్స్ సమావేశం జరిగినది. ఈ సమావేశంలో దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ వృద్వి మాట్లాడుతూ మాటూరు పేట, దెందుకూరు పిహెచ్సి పరిధిలో ఒక సంవత్సరం నుంచి 19 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ(15,203) పిల్లల్లో వచ్చే నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ 400 ఎంజి టాబ్లెట్ ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎమ్స్ ద్వారా మింగించడం జరుగుతుంది.ఒక సంవత్సరం



నుండి రెండు సంవత్సరాల వరకు అర టాబ్లెట్, రెండు సంవత్సరాల నుండి ఒక టాబ్లెట్ మూడు నుంచి 19 సంవత్సరములు దాకా ఒక టాబ్లెట్ భోజనము తర్వాత నమిలి మింగించవలెను. దీనివలన ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు. అనారోగ్యంతో ఉన్న పిల్లలకి ఇవ్వకూడదు. వైద్యుల సూచనల మేరకు ఇవ్వవలెను. 20వ తారీకు తీసుకొని పిల్లలకు మరల 28వ తారీకు ఇవ్వటం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ రావు మాట్లాడుతూకలెక్టర్ ఆదేశం మేరకు అన్ని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలో హెడ్మాస్టర్లకు తెలియపరచడం జరుగుతుందని,అందరి పిల్లలకు ఈ టాబ్లెట్ వేయడం జరుగుతుందని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్స్ సత్యవతి,సుజాత, ఎంఎల్ హెచ్పి ఐశ్వర్య, జోత్స్న, మున్సిపల్ అధికారులు, హెల్త్ సూపర్వైజర్స్ భాస్కరరావు, లంకా కొండయ్యపాల్గొన్నారు.

## సాదాబైనామ పరిష్కరించాలని గార్ల తహసిల్దార్‌కు గిరిజన సంఘం నాయకుల వినతిపత్రం



**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న సాదాబైనమా దరఖాస్తులను పరిష్కరించాలని గార్ల తహసిల్దార్ రవీందర్ వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య.హరినాయక్,మండల అధ్యక్షుడు మాళోత్ శాంతికుమార్, గిరిజన నాయకులు అజ్మీర.వెంకన్న, సాయిరాం,రైతులుశీనివాస్,రమేష్,యాదయ్య,పూల్ సింగ్ తదితరులు ఉన్నారు.

## అన్నం ఫౌండేషన్లో భట్టి జన్మదిన వేడుకలు



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క జన్మదిన వేడుకలు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. ఆయన అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు. ఖమ్మం నగరంలో పగడాల కిషోర్ ఆధ్వర్యంలో అన్నం ఫౌండేషన్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.భట్టి విక్రమార్క పుట్టినరోజున ఆనాధలు, వికలాంగులకు భోజనం అందించడం తనకు ఆనందంగా ఉందని కిషోర్ తెలిపారు.తమ అభిమాన నేత మరిన్ని అత్యున్నత పదవులు పొందాలని ఆయన కోరారు.భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గం ప్రజల సహకారంతో వరసగా నాలుగు సార్లు గెలుపొంది రాష్ట్రానికి ఉప ముఖ్యమంత్రిగా సేవలాందిస్తున్నారు. భట్టి లాంటి లీడర్లు ఆరుదగా ఉంటారని అలాంటి వారికీ ప్రజలు సహకారం ఎప్పుడు ఉంటుందని ఆయన అన్నారు.భట్టి సతీమణి నందిని కూడా రాజకీయాల్లో అతన్నత పదవులు పొందాలని అయన అభిలాషించారు. ఈకార్యక్రమంలో అన్నం సేవా ఫౌండర్ శ్రీనివాసరావ్ కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# ఈ కార్యదర్శి మాకొద్దు సార్...

- మిట్టపల్లి బీసీ కాలనీ వాసుల నిరసన
- పంచాయతి సెక్రటరీ పై చర్యలు కోరుతూ ఆందోళన

**తల్లాడ, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఈ కార్యదర్శి మాకొద్దు... గ్రామంలో బీసీ కాలనీపై సవతి తల్లి ప్రేమ చూపుతూ బీసీ కాలనీ వాసులను అవమానకరంగా చూస్తున్నాడు.. పారిశుధ్యం గురించి అసలే పట్టించుకోడు.. ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తాడు.. అదే బీఆర్ఎస్ నాయకులు చెపితే మాత్రం వెంటనే స్పందిస్తాడు.. అందుకే కార్యదర్శి సురేష్ ను మార్చండి...అతని నిర్లక్ష్య వైఖరిపై చర్యలు తీసుకోవాలి... అంటూ తల్లాడ మండలం మిట్టపల్లి గ్రామానికి చెందిన పలువురు గ్రామస్తులు నిరసనకు దిగారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... తల్లాడ మండలం మిట్టపల్లి బీ సీ కాలని విధుల్లో యక్కడి చెత్త అక్కడే వుంటుంది... చెత్త సేకరణ గ్రామా పంచాయతి వాహనాలు వచ్చి వ్యర్థాలు తీసుకెళ్లిన ఆనవాళ్ళు మచ్చుకైనా లేవు... అంటూ స్థానిక గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.. ఆనేక మార్లు స్థానిక గ్రామ పంచాయితీ కార్యదర్శి సురేష్ కీ తెలిపి పిర్యాదు చేసినా యెటువంటి శుభ్రత చర్యలు తీసుకోలేదని మండి పడ్డారు. ఫోన్ చేసినా కనీసం స్పందించడు.. గులాబీ నాయకులకూ మాత్రమే సకాలంలో స్పందిస్తాడు... వారి పనులు మాత్రమే పూర్తి చేస్తాడు... అంటూ






పాత్రికేయుల సమావేశములో మిట్టపల్లి గ్రామస్థులు వెల్లడించారు. సదరు పంచాయతి కార్యదర్శి సురేష్ పై స్థానిక ఎంపీడీఓ, ఎం పీ ఓ లకు సురేష్ నిర్లక్ష్యం పై గ్రామస్తులు మూకుమ్మడిగా ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో శేక్, మేరీన్ పాషా, మిర్యాల సీతా రాములు, జక్కం పూడి మంగమ్మ, శేషయ్య, తిరుమలి, మారెమ్మ, కాటికాల గోపమ్మ, శ్రీ దేవీ, స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. కార్యదర్శి సురేష్ నీ తక్షణమే విధులనుండీ తొలగించాలి అంటూ నినదించారు.

## వై.పి.ఎల్ యాదవ ప్రీమియర్ లీగ్ పోస్టర్ ఆవిష్కరించిన మహబాద్ మున్సిపల్ కమిషనర్ రవీందర్ యాదవ్

**కెరటం న్యూస్ గార్ల ప్రతినిధి:** మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ ఆఫీస్ నందు శనివారం జరిగిన సమావేశంలో తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు సూత్ర రాజు యాదవ్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్ రవిందర్ యాదవ్ మరియు గోగుల రాజు యాదవ్ కలిసి వై పి ఎల్ యాదవ ప్రీమియర్ లీగ్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు మున్సిపల్ కమిషనర్ సంఘం సభ్యులతో మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉత్సాహానిస్తాయని యాదవుల ఐక్యత కోసం, యువతలో చైతన్యం తీసుకురావడం కోసం ఉత్సాహం గా టోర్నమెంట్ ని నిర్వహిస్తున్నటువంటి ఆర్గనైజర్లకి, యాదవ యువతకు యాదవ పెద్దలకి శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ



కార్యక్రమంలో తెలంగాణ యాదవ మహాసభ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి నసర్ల బాబురావు యాదవ్ గౌరవాధ్యక్షులు నేతుల వెంకన్న యాదవ్ ఉపాధ్యక్షులు రేఖా దేవేందర్ యాదవ్ పట్టణ అధ్యక్షులు పెరుగు వేణు యాదవ్ పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ద బోయిన రవి యాదవ్, పట్టణ యూత్ అధ్యక్షులు రేఖ నవీన్ యాదవ్, 29 వ వార్డు అధ్యక్షులు జక్కుల వెంకట్ యాదవ్, 31వ వార్డు అధ్యక్షులు జిలుగుల రాజశేఖర్ యాదవ్, జిల్లా యాదవ జర్నలిస్ట్ కన్వీనర్ జంగిలి మధు జిల్లా యాదవ్, యూత్ సెక్రెటరీ నూకల రాకేష్ యాదవ్ దండి గుమాకర్ యాదవ్, దేవర బోయిన రవి యాదవ్ లు తదితరులు పాల్గొన్నారు.

